

మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిని నిలదీస్తున్న ధరావత్ బుజ్జమ్మ

## సీఎంను, మంత్రి ఎర్రబెల్లిని విమర్శించే హక్కు లేదు

- జాగో తెలంగాణ ఓటరు చైతన్య యాత్రను అడ్డుకున్న గిరిజన మహిళ
- మాజీ ఐఏఎస్ అధికారి మురళిని నిలదీత

పెద్దవంగర, నవంబర్ 17 : నీదేం పార్టీ.. ఇక్కడొచ్చి సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుపై నీకు మాట్లాడే హక్కులేదని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని నిలదీశారు. జాగో తెలంగాణ ఓటరు చైతన్య యాత్ర శుక్రవారం పెద్దవంగరకు చేరుకుంది యాత్రతో వచ్చిన మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావులను విమర్శిస్తూ మాట్లాడుతున్న తరుణంలో పెద్దవంగరకు చెందిన గిరిజన మహిళ ధరావత్ బుజ్జమ్మ అడ్డుకున్నారు. ''నీదేం పార్టీ.. నువ్వు ఇక్కడ ఏం చేశావ్.. మాలాంటోళ్లకు కేసీఆర్ ప్రభుత్వం అన్ని కల్పిస్తుంది. బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేయొద్దని ఎందుకు అంటావ్''.. అని మురళిని గిరిజన మహిళ ప్రశ్నించింది. మురళితోపాటు యాత్రకు వచ్చిన వారిలో ఓ వ్యక్తి దమ్ముంటే మా ఊరికి వచ్చి మీటింగ్ పెట్టు అంటూ.. దయాకర్‌రావు దగ్గర డబ్బులు తీసుకొని వచ్చి మాట్లాడుతున్నావా.. అంటూ మహిళను ప్రశ్నించారు. అదే సమయంలో నినాదాలు చేస్తూ కల్వకుంట్ల కుటుంబం నశించాలి.. కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కొందరు గిరిజన మహిళను అక్కడ నుంచి కొంత దూరం తీసుకెళుతుండటంతో కేసీఆర్‌ను, దయాకర్‌రావును అంటుళ్లంటే.. మీరే పెద్ద దొంగలని ఎదురు తిరిగింది. పక్కనే ఉన్న అనపురం రవితోపాటు మరికొందరు ఓ మాజీ ఐఏఎస్ అధికారి అయి ఉండి కూడా ఓటర్ల చైతన్య యాత్ర అనే ముసుగులో ఓ వైపు బీఆర్‌ఎస్, మరో వైపు బీజేపీ పార్టీలకు ఓట్లు వేయొద్దని చెప్పడం సిగ్గు చేటని, అలా మాట్లాడటం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ముసుగులో తిరుగుతున్న మీరంతా అలా మాట్లాడటం కంటే మీరంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకొని హస్తానికి ఓటు వేయాలని ప్రచారం చేస్తే బాగుండేదని మండిపడ్డారు. గిరిజన మహిళ అడ్డుకోవడంతో వారంతా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### అంధ పాఠశాలకు విద్యార్థుల ఆర్థిక సాయం

దేవరుప్పుల, నవంబర్ 17 : విజయవాడకు చెందిన స్నేహ ఫౌండేషన్ అంధ పాఠశాలకు మండల కేంద్రంలోని బాలయేసు పాఠశాల విద్యార్థులు రూ.78,541 విరాళంగా అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ జేసురాజ్ సూసాయప్పన్ మాట్లాడుతూ స్నేహ ఫౌండేషన్ నిర్వాహకులు అంధ పాఠశాల నిర్వహణకు విరాళం కావాలని కోరడంతో పై మొత్తాన్ని విద్యార్థులు జమ చేసి శుక్రవారం ఫౌండేషన్ బాధ్యులకు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా, మదన్‌మోహన్, మహేశ్, కృష్ణ, మాధవి, అనిత, పాషా ఉన్నారు.

### మృతుడి కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర, నవంబర్ 3 : మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన పాకనాటి సత్యనారాయణరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు, బీఆర్‌ఎస్ నేతలు హాజరై మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట వరంగల్ డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు రామసాయం కిశోర్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి వీరారెడ్డి దామోదర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ సోమారెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, ఎంపీటీసీ రవీందర్‌నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, విజయ్‌పాల్‌రెడ్డి, రాజుయాదవ్, వరప్రసాద్‌రెడ్డి, శేఖర్, ఉన్నారు.

### బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి తనయుడి పరామర్శ

రాయపర్తి, నవంబర్ 17 : మండలంలోని మైలారం గ్రామ చక్రు తండాలో బీఆర్‌ఎస్ నాయకుడు గుగులోత్ అమర్‌సింగ్ అనారోగ్యంతో మృతి చెందాడు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తనయుడు ఎర్రబెల్లి ప్రేమ్‌చందర్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు, జడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచ్ లేతాకుల సుమతీయాదవరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


పెద్దవంగర : మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల : ఎర్రబెల్లికి మద్దతు తెలుపుతున్న మాస్టికుల కుటుంబ సభ్యులు

# అభివృద్ధికే అండగా ఉంటాం

- బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్ 17 : అభివృద్ధి ప్రదాత, నిత్యం నిరుపేదలకు అండగా నిలిచే రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకే అండగా ఉంటామని బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు అన్నారు. శుక్రవారం అవుతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర ఏఐటీయూసీ సభ్యులు కాలోజు నర్సింహాచారి, కుమ్మరి సంఘ నాయకులు పగిడిపాల హరీశ్ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఎర్రబెల్లి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో మంత్రి దయాకర్‌రావుకు భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. భవిష్యత్‌లో సుముచిత స్థానం కల్పిస్తానని వారికి మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజుయాదవ్ ఉన్నారు.

### ఎర్రబెల్లికి మాస్టి కులస్తుల మద్దతు

దేవరుప్పుల : తామంతా మంత్రి ఎర్రబెల్లి దయార్‌రావుకు మద్దతుగా నిలిచి కారుగుర్తుకు ఓటేస్తామని దేవరుప్పులకు చెందిన ఎస్సీ ఉపకులమైన మాస్టికులస్తులు నాగిళ్ల రాములు నేతృత్వంలో 30 మంది కుటుంబ సభ్యులు ముక్తకంఠంతో తెలిపారు. పాలకుర్తి పార్టీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి ఎర్రబెల్లిని వారి కలిసి తమ సంఘీభావం తెలిపారు. మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, బాషిపాక అబ్బయ్య, జోగు ఐలమల్లు, జోగు ఐలయ్య, ఉప్పుల పరశురాములు ఉన్నారు.

### ఓయూ జేఏసీ మద్దతు

దేవరుప్పుల : పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగాబరిలో ఉన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓయూ జేఏసీ, బీఆర్‌ఎస్‌వీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎర్రబెల్లి కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విద్యార్థులు, మేధావులు, యువకులు, ఉద్యోగులు, కవులు, కళాకారులను కోరారు. స్థానికంగా ఉండి సేవలందిస్తున్న నాయకుడు కా వాలా..? టూరిస్టులు కావాలా..? అని ప్రశ్నించారు. మంత్రి ఎర్రబెల్లిని ఆశీర్వదించి కేసీఆర్ సీఎం అయ్యేలా దీవించాలని వారన్నారు. కార్యక్రమంలో టీఎస్ జాక్ చైర్మన్ వడ్డె ఎల్లన్న, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేల్పుకొండ వెంకటేశ్, సుధీర్‌కుమార్, ఓయూ జాక్ అధ్యక్షుడు హరినాథ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు అందె రవి, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, టీఎస్ రాష్ట్ర కన్వీనర్ యాకూబ్ ఉన్నారు.

### ఎర్రబెల్లికి అండగా ముదిరాజ్‌లు

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతు తెలిపారు. శుక్రవారం ఆయనను కలిసి వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఎర్రబెల్లి హయాంలో ఎనలేని అభివృద్ధి జరిగిందన్నారు.

### మంత్రిని కలిసిన మంచుప్పల గ్రామస్తులు

పాలకుర్తి : మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మంచుప్పల గ్రామస్తులు కలిసి తమ మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సదాలక్ష్మి, పద్మ, యాకమ్మ, ఎల్లమ్మ, కాకర్ల రమేశ్‌బాబు, సోమయ్య, చినబాబు తదితరులు ఉన్నారు. దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు పని చేస్తామని తెలిపారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం కేసీఆర్‌కు పట్టం కట్టాలని మంత్రి కోరారు. ప్రజలను నమ్మేది బీఆర్‌ఎస్‌ను మాత్రమేనని అన్నారు.


దేవరుప్పలలో మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు


రాయపర్తి : మంత్రికి మద్దతు తెలుపుతున్న మైలారం ముదిరాజ్‌లు



పాలకుర్తి : మంత్రితో మంచుప్పల గ్రామస్తులు

## 'ఎర్రబెల్లి'ని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు
- కార్యకర్తలతో సమావేశం


బీఆర్‌ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న సుధాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 17 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును 4వ సారి పాలకుర్తి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు అన్నారు. మండలంలోని పత్తేపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ఇంటింటికీ అందాయన్నారు. ఎర్రబెల్లి చేసిన అభివృద్ధిని మనం చూస్తూనే ఉన్నామని, ఇవన్నీ ప్రజలకు వివరించి మరోమారు కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ విశ్వకాంత్, వెంకట్‌రెడ్డి, మయూరి వెంకన్న, పనాక పాని, ఇన్‌చార్జి అశోక్, వీరన్న, గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్ పాల్గొన్నారు.

### ఘనంగా నాగుల చవితి వేడుకలు

పాలకుర్తి, నవంబర్ 17 : పాలకుర్తిలోని పాటిమీద ఆంజనేయస్వామి ఆలయ సన్నిధిలో శుక్రవారం నాగుల చవతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆలయానికి తరలివచ్చి స్వామి సన్నిధిలో ఉన్న పుట్టలో పాలు పోసి, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామికి పూజలు చేశారు. స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నాగుల చవతి వేడుకలు నిర్వహించారు.


పాటిమీది ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

## 20న ముదిరాజ్‌ల ప్రజా ఆశీర్వాద సభ


దేవరుప్పలలో మాట్లాడుతున్న ముదిరాజ్ నాయకులు

తొర్రూరు/దేవరుప్పుల, నవంబర్ 17 : ఈ నెల 20న తొర్రూరు శ్రీనివాసా గార్డెన్‌లో జరిగే ముదిరాజ్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ వ్యాప్తంగా ముదిరాజ్‌లు తరలివచ్చి విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుడు, రిటైర్డ్ కల్నల్ భిక్షపతి ముదిరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మంత్రి ఎర్రబెల్లి క్యాంపు కార్యాలయంలో, దేవరుప్పుల మండల కేంద్రంలో వేర్వేరుగా నిర్వహించిన సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్ పిలుపు మేరకు ముదిరాజ్ సోదరులు పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతు తెలిపి కారుగుర్తుకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. 20న జరుగబోయే ముదిరాజ్‌ల ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేశ్, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ కన్వీనర్ చిక్కుడు రాములు, నాయకులు కట్ల సదానందం, మామిండ్ల శోభన్‌బాబు, గంధం చంద్రమూర్తి, రెడ్డబోయిన మహేశ్, రాములు, యాకయ్య, దేవరుప్పుల మండల అధ్యక్షుడు నర్ర సోమశేఖర్, జిల్లా నాయకులు గొడుగు మల్లికార్జున్, మారబోయిన సత్తయ్య, పెండెల కనకయ్య, బొందుగుల సోమయ్య, చిక్కుడు ఎల్లయ్య, బొందుగుల యాదగిరి, బొజ్జం యాకయ్య, తునికి అంజయ్య, కాశబోయిన నాగేశ్ ఉన్నారు.